విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 04 సెప్టెంబరు 2024 8 పేజీలు

నిధులు దుర్వినియోగానికి పాల్పడితే చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి: నిధుల దుర్వినియోగానికి పాల్పడితే చర్యలు తప్పవని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ హెచ్చరించారు.డక్కిలి మండలము వెలుగు కార్యాలయంలోని డక్కిలి మండల సమాఖ్య లోని 27 గ్రామ సంఘాలలో జరిగిన నిధుల దుర్వినియోగం రూ. 1,05,68,405/-లపై విచారణ జరిపిన అనంతరం నిధుల దుర్వినియోగానికి పాల్పడిన సంబందిత సిబ్బంది 7 మంది పై తగు చర్యల నిమిత్తం ఉమ్మడి నెల్లూరు జిల్లా కలెక్టర్ వారికి లేఖ పంపడం జరిగిన దని తిరుపతి జిల్లా కలెక్టర్ తెలిపారు. తప్పు చేస్తే ఎంతటి వారైనా, వారిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది ఎవరూ కూడా ఇలాంటి చర్యలకు పాల్పడరాదని, అందరూ జాగ్రత్తగా ప్రజలకు అంకిత భావంతో తమ సేవలను అందించాలని సూచించారు.

నిత్యావసర ధరలు తగ్గించాలి

- ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలి
- అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి
- పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

\- సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి

2

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట లో మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి పాల్గొన్నారు. కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయం ముందు బైఠాయిం చారు. రోజు రోజుకి పెరిగిపోతున్న నిత్యవసర వస్తువులు ధరలపై ఏవో రవికుమార్‌కి వినతిపత్రాన్ని అందజేశారు.

మత్తులో యువత

విశాలాంధ్ర - ఏర్పేడు :

విద్యార్థులు యుక్త వయసులో విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత విద్య ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయి, డ్రగ్స్‌కి అలవాటు పడి తమ బంగారు భవితను చేజాతల నాశనం చేసుకుంటున్నారు. కుటుంబానికి గ్రామానికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కలలు కంటుంటే వీరు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకింది .యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ చోరీలకు పాల్పడుతూ ఇతరులపై దాడులు చేస్తూ ప్రమాదాలకు పాల్పడుతున్నారు.. అంతేకాకుండా ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే వారిపై దాడులు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

- మితిమీరుతున్న గంజాయి, డ్రగ్స్
- అవగాహన లేకపోవడమే జీవితాలు బలి...

2లో

వి. కోటలో... కలెక్టర్, ఎస్పీ

దగ్గరుండి శాంతి భద్రతల పర్యవేక్షణ

ఇరు మతాలవారు సంయమనం పాటించేందుకు పీస్ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - వి.కోట : మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ఓ పాఠశాల ఆవర ణలో ఆ ప్రాంతానికి చెందిన ఓ వర్గం యువకులు క్రికెట్ ఆడుతున్న సమయంలో బంతి సమీపంలోని ఓ ఇంట్లో పడటంతో మొదలైన చిన్న వాదన దుర్భాష అనంతరం రెండు వర్గాల మధ్య కొట్లాటకు దారితీయడం. ఇరు వర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేసుకోవడం జరిగింది. అనంతరం అదే రోజు సాయంత్రం ఇదే విషయమై రెండు మతాలు మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. రెండు మతాలు చెందిన వారు కొట్లాడుకోవడం పెద్ద రచ్చయ్యింది దీంతో తమ దాడి చేసిన వర్గం పై మరో వర్గం వారు వారికి చెందిన దుకాణాలను టార్గెట్ చేసుకుంటూ బజారు వీధి మొత్తం కర్రలతో కలియ తిరిగి దుకాణాల ముందున్న బోర్డులు, బల్లలు ధ్వంసం చేశారు. వీధి విక్రయ దుకాణాలను దోచుకున్నారు. కొన్ని చోట్ల దుకాణాలకు ఆటోలు ద్విచక్ర వాహనాలకు నిప్పు పెట్టారు. మండల కేంద్రం లోని ప్రధాన రహదారిపై వందల కొద్ది ప్రజలు చేస్తున్న ఆందోళనతో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. వాస్తవానికి గొడవ జరిగిన వారికి దుకాణ దారులకు సంబంధమే లేక పోయినా వారి జీవనోపాధికి ఆటంకం కలిగించటం శోచనీయం. ఇదిలా ఉండగా శాంతి భద్రతలకు ఆటంకం కలుగుతోంది.

2

పిల్లలు మెచ్చి ఇష్టంగా తినేలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అందించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులకు సూచిం చారు. మంగళ వారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం తయారు చేసే వంట ఏజెన్సీలు, కుక్స్, అక్షయపాత్ర,ఇస్కాన్,విద్యాశాఖ అధికారులు, ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అసిస్టెంట్లతో కలెక్టర్ వర్క్ షాప్ నిర్వహించారు.

పిల్లలు మెచ్చేలా... మధ్యాహ్న భోజనం

- ప్రభుత్వ మార్గదర్శకాలమేరకు మెనూ పాటించాలి
- పౌష్టికాహారం నాణ్యతగా శుచిగా అందించాలి
- అధికారులకు కలెక్టర్ వెంకటేశ్వర్ సూచన

2

మత్తులో యువత

(మొదటి పేజీ తరువాయి) ఏర్పేడు మండలంలోని ఏర్పేడు మండల కేంద్రంతో పాటు ఆమందూరు ,ఆమందూరు బీసీ కాలనీ, బాలకృష్ణాపురం, పాపా నాయుడు పేట, పల్లంపేట, మేర్లపాక, చెన్నంపల్లి తదితర గ్రామాల్లోని కొంతమంది యువత గంజాయి మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.. ఆయా గ్రామాల్లో యువత ఏకంగా గంజాయి అమ్మి వారు తాగి గంజాయి మత్తులో నేరాలకు దాడులకు పాల్పడుతున్నారు.. ఎక్కువగా ఇంటర్, డిగ్రీ విద్యార్థులే ఈ గంజాయి మత్తులో పడి జోగుతున్నారు.. చెన్నంపల్లి అరుంధతి వాడికి చెందిన కృష్ణయ్య కుమారుడు మేఘనాథం తిరుపతిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ అయితే ఆ యువకుడు ఇటీవల తన స్నేహితులతో కలిసి గంజాయి తాగడానికి అలవాటు దీంతో తరచూ తల్లిదండ్రులతో మేఘనాథం డబ్బులు అడుగుతున్నాడు ఇవ్వకపోతే తల్లిదండ్రుల మీద తిరగబడి దాడికి పాల్పడుతున్నాడని ఇటీవల రెండు రోజుల క్రితం మేఘనాథం తండ్రి కృష్ణయ్య ఏర్పేడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. డబ్బు ఇవ్వకపోవడంతో ఇల్లు వదిలి తన స్నేహితులతో కలిసి బయటికి వెళ్లిపోయాడని కృష్ణయ్య ఫిర్యాదుల ఎక్కడ ఎతికిన ఆచూకీ లభ్యం కాలేదని చెప్పారు. తరచూ ఇంటికి వచ్చి తన కుమారుడిని తీసుకెళ్లే స్నేహితులని అడిగితే తమపై దౌర్జన్యం చేస్తున్నారని కృష్ణయ్య ఆందోళన వ్యక్తం అదేవిధంగా ఇటీవల ఓ నెల రోజుల క్రితం ఆమందూరు బీసీ కాలనీలో కొంతమంది యువత గంజాయి తాగి మత్తులో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న పరిస్థితి నెలకొంది. ఈ సంఘటన మీద యువత తల్లిదండ్రులు పోలీసులకు చరవాని ద్వారా ఫిర్యాదు చేయడంతో పోలీసులు వచ్చి యువతని చెదరగొట్టి సంఘటన స్థలం నుండి పంపించారు.అంతేకాకుండా ఏర్పేడు మండలంలో. దీన్ని బట్టి చూస్తే మండలంలో చాలా చోట్ల యువకులు మద్యం పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్ లోని తంబాకును దులిపేసి దాని స్థానంలో గంజాయిని నింపుకుని దమ్ము లాగిస్తూ అలవాటు చేసుకుంటున్నారని ఏకంగా తల్లిదండ్రులే పోలీసులకు చెబుతున్నారు.. అడిగిన ప్రశ్నించిన తల్లిదండ్రులు మీద ఏకంగా మద్యం మత్తులో యువకులు దాడులు చేసిన సందర్భాలు కూడా మండలంలో ఎన్నో ఉన్నాయి..మత్తె ప్రపంచం...ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటు న్నారు. మత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిస అవుతుంది. బానిసలుగా మారిన యువకులు శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరి స్తున్నారు.. తొలి దశలో గుర్తించలేని తల్లిదండ్రులు ఆలస్యంగా తెలుసుకుని బెంగుళూరు, విజయవాడ తదితర ప్రాంతాల్లో వారి జీవితాలను మార్చడానికి కౌన్సిలింగ్ లు ఇప్పిస్తూ తల్లిదండ్రులు పడరాని పాట్లు పడుతున్నారు..తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి..యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. కాలేజీలకు వెళ్తున్నారా లేదా ఎవరితో తిరుగుతున్నారు ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృష్టి సారించాలి లేదంటే పిల్లల భవిష్యత్తు పాడైపోతుంది. పిల్లల ప్రవర్తనలో ఏమాత్రం తేడా కనిపించిన తల్లిదం డ్రులు అప్రమత్తం కావాల్సిన అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో ఉంది..యువతలో అవగాహన నింపాలి.యుక్త వయసులో యువత ఏం చేస్తున్నారో వారికే తెలియని వయసు. అలాంటి పరిస్థితుల్లో ఒకటి రెండు సంఘటనలు తమ దృష్టికి వచ్చినప్పుడు వెంటనే పోలీసులు, డ్రగ్స్ నివారణ అధికారులు ఆ ప్రాంతాల్లో పర్యటించి యువతతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగా హన పెంచాలి. ముఖ్యంగా ముఖ్యంగా గంజాయి తో యువత జీవితాలు నాశనం కాకుండా అవగాహన కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో చేపడితే యువత అటువైపు వెళ్లే అవకాశం ఉండదు.

వి. కోటలో... కలెక్టర్, ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి) పోలీసులు రంగంలోకి దిగినా ఫలితం లేకుం డా పోయింది పోలీసుల పై సైతం రాళ్ల దాడి జరిగింది. డిఎస్పి డి. ప్రభాకర్‌తో పాటు మరో ఎస్బి కానిస్టేబుల్ ప్రకాష్‌కు తలలకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమించడంతో స్థానిక తహశీల్దారు పార్వతమ్మ పరిస్థితి ని కలెక్టర్, పోలీసులు కలెక్టర్ కు వివరించారు. దీంతో సమస్య పెద్దది కాకుండా ఉండేందుకు రాత్రికి రాత్రే కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ చందోల్ వి. కోటకు చేరుకొని దగ్గరుండి పరిస్థితి ని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఈ లోగానే మరో వర్గం వారు ఓ నాయకుడికి చెందిన పలు ప్రైవేటు బస్సు లను ధ్వంసం చేసి భారీ గా ఆస్థి నష్టం కలిగించారు. వెంటనే 144 సెక్షన్ ను అమల్లోకి తెచ్చి పరిస్థితి ని అదుపులోకి తెచ్చిన కలెక్టర్, ఎస్పీ లు మంగళవారం రెండు మతాలు ప్రముఖులు, ముఖ్య నాయకులతో రెండు వేర్వేరు చోట్ల వారితో చర్చించి పీస్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ గొడవకు కారకులైన ఇరు మతాలు నుండి అటు పది ఇటు పది మందిపై ఎఫ్ ఐ ఆర్ లను నమోదు చేశారు. మరో రెండు రోజుల పాటు 144 సెక్షన్ కొనసాగిస్తూ మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో పికెట్లు ఏర్పాటు చేశారు.మొత్తం 6 మంది డిఎస్పీ లు, 8 మంది సిఐలు 150 సిబ్బంది తో గస్తీ నిర్వహిస్తున్నారు. కాగా 30 యాక్టు అమల్లో ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు.

రేపు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

– సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండు చేస్తూ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా జయప్రదం చేయాలని ఆ పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం శ్రీకాళహస్తిలో గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ... నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు ఆకాశాన్ని తాకు తున్నాయన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఏమీ కొనలేని దుస్థితికి చేరుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం విపరీతంగా పెంచుతోందన్నారు. పేదల ఆదాయం పెరగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఇక శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అన్యా క్రాంతమైన పేదల భూములు కాపా డాలని మురళి డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జన మాల గుర వయ్య, పట్టణ కార్యదర్శి రొడ్డా గోపి, సివిల్ సప్లై వర్క ర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అయ్యప్ప, యువజన సంఘం నాయకులు ముని, రుక్కు, బాబు రాజ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయి. బియ్యం, పప్పులు, చింతపండు వంటి నిత్యావసర వస్తువులతోపాటు కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఏం కొనేట్టు లేదు. ఏం తినేట్టు లేదు. దీనికితోడు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచింది. పేదల ఆదాయం పెరగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజా జీవనం అస్తవ్యస్థంగా మారుతోంది. అధిక ధరల తగ్గింపు హామీలు కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం పంపిణీతో సరిపెట్టేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న సర్కార్ కేవలం కార్పొరేట్ గుత్త పెట్టుబడదారులు అడుగులకు మడుగులొత్తుతూ పాలన సాగిస్తోందే తప్ప ప్రజా జీవన ప్రమాణాల మెరుగుదలకు ఏమాత్రం ప్రయత్నించడం లేదు. ఒకవైపు కొత్త రేషన్కార్డుల మంజూరుకు జనాభా లెక్కలతో ముడిపెడుతూ, మరోపక్క కార్డు దారులు మరోసారి ఆధారాలు చూపి రేషన్కార్డులు పునరుద్ధరించు కోవాలనే నిబంధనలు పెడుతూ రేషన్కార్డులు కుదించే యోచనలో ప్రభుత్వాలున్నాయి. దరఖాస్తు చేసు కున్న అర్హులందరికీ రేషన్కార్డులు మంజూరు చేయాలనే సుప్రీం కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నాయి. పేదరిక నిర్మూలన తోపాటు ప్రజలకు పౌష్టిక ఆహారం అందించే బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకునేందుకు చూస్తు న్నాయి.2014-15 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 8-9 మధ్య వుంటే నేడు 3-4 మధ్యకు పడిపోయింది. 2011 జనాభా ప్రాతిపదికన ప్రస్తుతం దేశ వ్యాప్తంగా దాదాపు80.48 కోట్ల రేషన్కార్డులుండగా, మన రాష్ట్రంలో అంత్యోదయ కార్డులతో కలిపి 89.25 లక్షల రేషన్ కార్డులున్నాయి. 2024 నాటికి దేశంలో రేషన్కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నవారు 13 కోట్లకుపైగా వున్నారు. దీనినిబట్టి దేశంలో దాదాపు 95 కోట్లమంది దారిద్ర్యరేఖకు దిగువన వున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనికితోడు ప్రపంచ ఆహార సూచికలో భారతదేశం 129 స్థానంలో వుండడం ప్రమాద ఘంటికలు మ్రోగిస్తోంది. తాము కేంద్రంలో అధికారం చేపట్టిన 100 రోజుల్లో ధరల భారాలు తగ్గిస్తామంటూ 2014 ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు 10 ఏళ్లు దాటినప్పటికీ 3 అమలుకు నోచుకోలేదు. ఆహార భద్రతా చట్టం పకడ్బందీ అమలు, ధరల స్థిరీకరణ నిధి, రైతుల పంటలకు గిట్టుబాటు ధర వంటి హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. పైగా 2014 నాటినుండి ఇప్పటివరకు అన్ని వస్తువుల ధరలు దాదాపు 200 శాతానికి పైగా పెరిగాయి. వంటగ్యాస్ ధర రు. 400/- నుండి రు. 950/-లకుబీ బియ్యం కిలో రూ. 20/-లు నుండి రూ. 70/-లకుబీ కందిపప్పు కిలో రూ.65/- నుండి రూ. 210/లకుబీ వేరుశనగనూనె రూ.60/- నుండి రూ.220/-లకుబీ పెట్రోల్ లీటరు రూ. 60/- నుండి రూ. 110/-లకుబీ డీజిల్ లీటర్ రూ.50/- నుండి రూ.98/-లకు చేరాయి. టమాటా, ఉల్లిపాయలు, మిర్చి, కూరగాయల ధరలు కిలో రూ. 100/-లు దాటేస్తున్నాయి.జన జీవనాన్ని అస్తవ్యస్థం చేస్తున్న అధిక ధరలను అరికట్టి, పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) జాతీయ సమితి పిలుపులో భాగంగా 2024 సెప్టెంబర్ 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు మన రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో సి.పి.ఐ. ప్రజాందోళనలను నిర్వహించనుంది. ఈ ఆందోళనలలో యావన్మంది ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.డిమాండ్స్ : 1. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి. 2. ధరల స్థిరీకరణకు బడ్జెట్లో తగు నిధులు కేటాయించి, సక్రమంగా వినియోగించాలి. 3. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి. 4. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరచి, కేరళ తరహాలో నిత్యావసర వస్తువులను సబ్సిడీ రేట్లకే చౌకడిపోల ద్వారా అందించాలి. 5. ఆహార భద్రతా చట్టాన్ని కచ్చితంగా అమలుచేయాలి. 6. పెట్రో ల్, డీజల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలి. 7. రేషన్ కార్డుదా రులకు ఈకేవైసి ప్రక్రియ సులభతరం చేసి, సరైన ఏర్పాటుచే యాలి. 8. జనాభా గణన నిర్వహించాలి అని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మోదుగుల పార్థసారథి, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి సిహెచ్ సుధాకర్ రెడ్డి, సత్య వేడు నియోజకవర్గ కార్యదర్శి ఆభాకం చిన్నరాజు, బుచ్చి నాయుడు కండ్రిగ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఇలప నాగేంద్ర, సులూరుపేట సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి ఆనంద్, పట్టణ సహాయ కార్యదర్శి బాలు, శ్రీనివాసులు,టి రమ ణయ్య, వెంకట కృష్ణయ్య, ప్రభుదాసు, ఓ. కుమారు, ప్రభు దాసు,కృష్ణమూర్తి,మురళి,తరుణ్,నాగార్జున్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం

విశాలాంధ్ర – తిరుపతి సిటీ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన,శుచిగా ఉండేలా భోజనం అందించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మెనూ ఉండేలా బలవర్ధ కమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. స్థానికంగా సీజనల్‌గా అందుబాటులో ఉండే కూరగాయలతో, ఆకు కూరలతో పిల్లలు ఇష్టపడి తినేటువంటి ప్రభుత్వ నిర్దేశిత మెనూ మేరకు వంటకాలు చేస్తే బాగుంటుందని అన్నారు. ప్రభుత్వం నుంచి పోషకాలు ఉన్న ఫోర్టిఫైడ్ రైస్ అందజేస్తున్నట్లు చెప్పారు. అక్షయ పాత్ర, ఇస్కాన్, పలువురు ఏజెన్సీలు, అధికారులు వర్క్ షాప్ లో పలు సూచనలు చేయ గా వాటిని నోట్ చేసుకుని ప్రభుత్వానికి పరిశీలన కొరకు నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి వి.శేఖర్, ఉప విద్యా శాఖ అధికారులు, అక్షయ పాత్ర ప్రతినిధులు, ఇస్కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంద్రాణి నమ్మించి మా కొంప ముంచింది



విశాలాంధ్ర- తిరుపతి సిటీ: పొదుపు డబ్బు కాజేసి తమ గ్రూప్ లీడర్ తమ కొంప ముంచిందని స్థానిక తాతయ్య గుంట కట్ట ప్రాంతంలోని సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. లీడర్ ఇంద్రాణి సంఘం డబ్బులను కుమారుడి అమెరికా చదువు కు ఖర్చు చేసిందని ఆరోపించారు. ఇంద్రాని తన ఆస్తులను అక్క కూతురుపై రాసిందని చెప్పారు. పూర్తిగా డబ్బు మాయం చేశాక తాను చెల్లించలేనని ఐపీ దాఖలు చేసి.. భాకరాపేటకు పారిపోయిందని మండిపడ్డారు. ఆమె కాపురం ఉండే ప్రాంతంలో మూడు కోట్లకు పైగా అప్పు చేసి తమ సంఘం డబ్బులు దాదాపు పది లక్షలతో పరార్ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బైరాగిపట్టెడలోని ఇండియన్ బ్యాంక్ లావాదేవీలతో తమ సంఘాలు నడుస్తున్నాయన్నారు. ఇంద్రాణితోపాటు మరో లీడర్ సంతకాన్ని కూడా ఫోర్జరీ చేసి అవకతవకులకు పాల్పడిందని కన్నీటి పర్యంతమయ్యారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం సంఘం సభ్యులు కవిత, వాణి, చంద్రకళ, సుబ్బలక్ష్మి, దేవి, శివరంజని , జానకి, శారద, పార్వతి పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ పరస్పర సహాయక జిల్లా కో-ఆపరేటివ్ మోటార్ ట్రాన్స్ పోర్ట్ సొసైటీ లిమిటెడ్, తిరుపతి.

19-3-12/జె. తిరుచానూరు రోడ్డు, తిరుపతి.

మహాజన సభ నోటీసు

మెంబరు మహాశయులకు విజ్ఞప్తి

శ్రీ బాలాజీ పరస్పర సహాయక జిల్లా కో- ఆపరేటివ్ మోటార్ ట్రాన్స్ పోర్ట్ సొసైటీ లిమిటెడ్ వార్షిక సర్వసభ్య సమావేశం 29.09.2024న ఆదివారం ఉదయం 10 గంటలకు పుత్తూరు పున్నమి హోటల్ ఎదురుగా ఉన్న కార్తీక్ ఫంక్షన్ హాల్‌లో జరుగును. కావున సభ్యులు అందరూ సకాలంలో హాజరుకావాలని తెలియజేస్తున్నాము.

ముఖ్య గమనిక: ప్రతి ఒక్కరు పాత గుర్తింపు కార్డు తీసుకువచ్చి, కొత్త గుర్తింపు కార్డు తీసుకోవాలి. పాత కార్డు లేని వారు ఆదార్ కార్డు తీసుకుని రావాలి.

తిరుపతి
తేది: 03.09.2024

అభినందనలతో.....
బి.తులసేంద్ర, అధ్యక్షులు
బి.ఇ.శివకుమార్, కార్యదర్శి

వాతావరణంలో మార్పు వచ్చింది -అప్రమత్తంగా ఉండండి

- జిల్లా మలేరియా వైద్యాధికారి. డాక్టర్. రూప్‌కుమార్

విశాలాంధ్ర - ఏర్రావారిపాలెం: ఎర్రావారి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం" ఆశ "డే "కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా వైద్య అధికారి డాక్టర్ రూప్ కుమార్ మాట్లాడుతూ వాతావరణంలో మార్పు సంభవించినందున ప్రతి ఒక్కరు కాశి వడపోసిన వేడి నీళ్లను తాగాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీరు నిల్వఉండకుండాచూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు సంభవిం చినప్పుడు నిర్లక్ష్యం ఊహించరాదన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీరు నిల్వ ఉండటం వల్ల డెంగు, మలేరియా , చికెన్ గున్యా, టైఫాయిడ్, మెదడువాపు, బోదకాలు, వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీరు నిల్వ వందుకుంటా చూసుకోవాలన్నారు.ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే ను కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగా హన కలిగి ఉండాలని వివ రించారు. అనంతరం ఫిజియోథెరపిస్ట్ వెంకటరమణ మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని వైద్యానికి శాఖ సిబ్బంది నిర్వహిం చాలన్నారు. కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం అనే సూక్ష్మ క్రిమి వల్ల వచ్చే ప్రతి సామాన్యమైన వ్యాధి అని గుర్తు చేశారు. ఈ వ్యాధి శర్మానికి నరాలకు షోకి నెమ్మదిగా పెరిగి వ్యాధి లక్షణాలు వంశపారంపరంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలి యజేశారు. ఈ వ్యాధి లక్షణాలు బయటపడిన వెంటనే 12 నెలల పాటు యాంటీబయోటిక్స్ కలయికతో చికిత్స అందించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్, లీ నా కుమారి, డాక్టర్ కళ్యాణ్ కుమార్ డిప్యూటీ డెమో కిరణ్ కుమార్, ఎంపీహెచ్వో, సిరాజుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్‌కృష్ణమ్మ,ఆరోగ్యశాఖసిబ్బంది,ఆశాకార్యకర్తలుపాల్గొన్నారు.

సుపరిపాలనే ... బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆశయం

శ్రీకాళహస్తిని అభివృద్ది బాటలో నడిపిస్తాం : బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సుపరిపాలనే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆశయమని... శ్రీకాళహస్తిని అభివృద్ది బాటలో నడిపించే సత్తా ఆయనకు ఉందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ చెప్పారు. శ్రీకాళ హస్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిది ప్రజా పరిపాలన అన్నారు. వైసీపీ హయాంలో శ్రీకాళహస్తిలో కుటుంబ పాలన సాగిందని కోలా ఆనంద్ విమర్శించారు. వైసీపీ నేతలు పెద్ద ఎత్తున భూ దందాలు, ఇసుక దోపిడీకి పాల్పడ్డారన్నారు. అయితే నేడు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అభివృద్ధే అజెండాగా పారదర్శక పాలన అందిస్తున్నారని కోలా ఆనంద్ కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎన్డీయే కూటమి నాయకులతో పాటు మీడియా ప్రతినిధుల సహకారం ఎంతైనా అవసరం అన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి 100 రోజులు గడవకముందే శ్రీకాళహస్తి నియోజ కవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మె ల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అవినీతి, అక్రమాలు, ల్యాండ్, మైన్స్ దోపిడీలకు అడ్డుకట్ట వేస్తూ మచ్చలేని పాలన అందిస్తున్నార న్నారు. అందుకు నిదర్శనం శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయమే నిదర్శనమన్నారు. గత పాలకులు వలన అస్తవ్యస్తమైన ఆలయాన్ని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నారన్నారు. భూదం దాలు, ఇసుక దోపిడీలను పూర్తిగా అరికట్టారన్నారు. గత పాలకుల దోపిడీలకు గురైన వైసీపీ బాధితులకు న్యాయం చేస్తున్నారన్నారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజల పక్షాన నిలబడుతున్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కారుతో శ్రీకాళహస్తిని అన్ని విధాలుగా అభివృద్ధికి ఎన్డీయే నేతలుగా సుధీర్ రెడ్డి, తాను ఎనలేని కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా పట్టణ దాహార్తి తీర్చడానికి పట్టణ అమృత పథకం ద్వారా రూ.24 కోట్లతో టెండర్లు పిలిచారన్నారు. అదేవిధంగా రూ.115 కోట్లతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో టూరిజం డెవలప్మెంట్ కోసం కేంద్ర మంత్రితో కలసి మంజూరు చేయించిన ఘనత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికే దక్కిందన్నారు. గతంలో వైసీపీ నేతలు కుటుంబ పాలన, భూదందాలు, ఇసుక దోపిడీలు చేసే వారని కోలా ఆనంద్ ఆరోపించారు. కానీ ప్రస్తుతం డబుల్ ఇంజన్ సర్కారు తో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని కోలా ఆనంద్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందుకు నియోజకవర్గ ప్రజలు, మీడియా ప్రతిని ధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కలసి ఎమ్మెల్యే బొజ్జల వెం కట సుధీర్ రెడ్డికి మన శ్రీకాళహస్తి అభివృద్ది కోసం సహకరించాలని కోలా ఆనంద్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, ఓబీసీ మోర్చ రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, జీవి అమర్నాథ్, పట్టణ ఓబీసీమోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, కందాటి మునిరాజా, ముప్పల కుమార్ నాయుడు, మన్నసముద్రం చెంగల్రాయులు రెడ్డి, భరత్ కుమార్ నాయుడు, చొక్కని రవిచంద్ర, పుచ్చకాయలు రమేష్ యాదవ్, సూర బిందు కుమార్, కృష్ణా రెడ్డి, ఇమ్మిడిశెట్టి మోహన్, సింగమాల కుమార్, టి. చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై ఉలవ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: ప్రత్యామ్నాయ పంట వేయడం కోసం ఉలవ విత్తనాలు 80 శాతం రాయితీపై పంపిణీ చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సి శివకుమార్ పేర్కొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వేరుశెనగ పంట వేయకుండా ఉన్నవారికి ప్రత్యామ్నాయంగా ఉలవ పంట పెట్టడానికి కులవ విత్తనాలు ఉపయోగపడతాయన్నారు వీటి ధర ఒక కేజీ 87 రూపాయలు ఉండగా రాయితీ 69 60 పైసలు పోగా 17:40 పైసలతో రైతుకు సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందన్నారు 10 కేజీలు ఒక ప్యాకెట్ రూపంలో 174 ఇవ్వడం జరుగుతుంది 10 కేజీల విత్తనాలు ఒక ఎకరా పంట సాగు సరిపోతుందన్నారు విత్తనాలు వేస్తున్నట్లు డిక్లరేషన్ వ్యవసాయ అధికారులకు సమర్పించాలని కోరుతున్నామన్నారు విత్తనం తీసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట చేయాలి పుంగనూరు వ్యవసాయ డివిజన్ పరిధిలో రొంపిచర్ల 150 పులిచెర్ల 91 సదుం 103 సోమల 173 చౌడేపల్లి 213 పుంగనూరు 294 పెద్ద పంజాని 360 గంగవరం 250 క్వింటాళ్లు మండల వారీగా కేటాయించడం జరిగిందన్నారు మొత్తంగా 1633 రైతులకు విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు విత్తనాలు కొనే రైతులు రైతు సేవా కేంద్రం ఇన్చార్జిలను మీ గ్రామంలో తెలియజేయబడిన తేదీల్లో ఆధార్ కార్డు పాస్ బుక్ తీసుకుని రావాలన్నారు బయోమెట్రిక్ పద్ధతులు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఉలవ పంటను తక్కువ ఖర్చుతో సాగు చేయవచ్చు తక్కువ నీరు అవసరం కూడా మెరుగుపడుతుంది గ్యారెంటీ దిగుబడిని సాధించవచ్చని ఆయన తెలిపారు.

ఏఈల నియామకాలను చేపట్టాలి

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో అసిస్టెంట్ ఇంజనీర్ల నియామకాలను చేపట్టాలని ఏపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి ఒటన్ డి సాంబశివరావు తిరుపతికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం ఆయనను ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఉయ్యాల రమేష్ బాబు, కార్యదర్శి, పుల్లా బాలాజీలు మాట్లాడుతూ గత పే రివిజన్ లో ఇంజనీర్లకు అన్యాయం జరిగిందని వివరించారు. భవిష్యత్తులో జరిగే పేరివిజన్ లలో ఈ తరహా అన్యాయం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇంజనీర్ల కోసం ప్రత్యేక పిఆర్ సిని అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ఏఈల నియామకాలను చేపట్టకపోవడంతో ఎక్కువ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో ఇంజనీర్ల కొరత తీవ్రంగా ఉందని తెలియ జేశారు. అదేవిధంగా ఇంజనీర్ల పదోన్నతుల్లో జాప్యాన్ని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్స్) పి. అయూబ్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి రవికుమార్, అసోసియేషన్ నాయకులు కే. జయప్రకాష్, డి. భాస్కర్ నాయుడు, కే. స్వాతి, కే. ముని ప్రసాద్, టి. వెంకట లక్ష్మీ, జి.రమేష్, సి. బాలాజీ, రవి తదితరులు పాల్గొన్నారు.

జ్వరం ఉంటే నిర్లక్ష్యం వద్దు...

రక్తపరీక్ష చేసుకోండి : డాక్టర్ ఉదయ్ శ్రీ

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : ఇటీవల కాలంలో వాతావరణంలో మార్పు రావడం వల్ల జరాలు వస్తున్నాయని దామినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ శ్రీ తెలియజేశారు మంగళవారం సాయి గ్రామపంచాయతీ, పరిధిలోనిఎన్టీఆర్ కాలనీ. నందు ఇంటింటికి వెళ్లి లార్వా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ జ్వరం వస్తే ఎవరు కూడా నిర్లక్ష్యం చేయవద్దని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా వైద్యం అందించడం జరుగుతుందని వివరించారు. ప్రతి శుక్రవారం" డే "ఫ్రైడే "ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు ఉత్పత్తి అయ్యి డెంగు, మలేరియా, చికెన్ గున్యా, లాంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాశి వడపోసిన నీళ్లు తాగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. . ఎవరు కూడా జ్వరం వస్తే నిర్లక్ష్యం చేసుకోవద్దని ఆసుపత్రికి వెళ్లి చూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వోలు, రామకృష్ణ, శ్రీనివాసులు ఎం. ఎల్. హెచ్. పి. యశోద,హెల్త్ అసిస్టెంట్. రమేష్, ఏ.ఎన్.ఎం. సుగుణ, ఆశా కార్యకర్తలు మమత, ప్రవల్లిక పాల్గొన్నారు.

విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఈశ్వరయ్య కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 20మంది పేద విద్యార్థులకు మంగళవారం "స్కూల్ మేళా హెల్ప్ టు రూరల్ ఎడ్యుకేషన్" స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో సుమారు రూ.1500 విలువ చేసే విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారిణి ఆర్. భువనేశ్వరి మాట్లాడుతూ... దాతలు ఇచ్చిన విద్యా సామాగ్రిని ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత చదు వులు చదివి తల్లిదండ్రు లకు, గురువులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఉద్బోధించారు. ఈ కార్యక్ర మంలో స్కూల్ మేళ హెల్ప్ టు రూరల్ ఎడ్యుకేషన్ సంస్థ సభ్యులు ఈ..జగదీష్ (అమెరికా), వెంకటేశ్వర్లు, స్కూల్ మేళా డివిజనల్ కో-ఆర్డినేటర్, పాఠశాల ఉపాధ్యాయిని శిరీష, సీఆర్ఎంటీ ప్రదీప్ కుమార్, కృష్ణయ్య, ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కలెక్టర్ హెచ్చరికలతో మెరుగైన పరిస్థితులు

- తహసిల్దార్ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : విద్యార్థులకు ఇంటి భోజనాన్ని తలపించే విధంగా ఏర్పాటు చేయడం పాఠశాల యాజమాన్యం బాధ్యత అంటూ తహసిల్దార్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు,ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలను తహసిల్దార్ ఐ సుబ్ర హ్మణ్యం, మొదటి మండల విద్యాశాఖ అధి కారి కే.రవీంద్రనాథ్ లు మంగళవారం ఆకస్మికంగా తనకి చేపట్టారు. పాఠశాలలోని విద్యార్థులకు అందించే వంట సరుకులు, వంటగదిని క్షుణ్ణంగా పరిశీలించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థులు దూరప్రాంతాలకు చెందినవారు ఒక తెగకు చెందినటువంటివారు వీరు ఎక్కువగా తాండాలు అటవీ ప్రాంతాలకు దగ్గరగా జీవనాన్ని కొనసాగించేవారు తల్లిదండ్రులను విడిచి విద్య కోసం ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో,అభ్యసిస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న మౌలిక సదుపాయాలు రుచికరమైనటువంటి భోజనం అందించడం యాజమాన్యం బాధ్యత, గత మాసంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేపట్టి హెచ్చరికలు జారీ చేయడంతో పరిస్థితులు క్షుణ్ణంగా మారి మెరుగైన టువంటి భోజనం ఏర్పాటు చేయడం హర్షదాయక మన్నారు, పాఠశాలలో ఉపాధ్యాయులు వంట నిర్వాహకులు పద్ధతులు మార్చుకొని ఇంకొంచెం మెరుగైనటువంటి సేవలు విద్యార్థులకు అందించాలన్నారు, మెనూ ప్రకారం భోజనం కచ్చితంగా ఏర్పాటు చేయాలని వారిని హెచ్చరించారు, పాఠశాల ప్రిన్సిపల్ బీరేంద్ర కుమార్ సింగ్ హాస్టల్లో ఏది జరిగిన బాధ్యత వహించాల్సి వస్తుందని వారికి హితవు పలికారు.

రైల్వే డిఆర్ఎం విశ్వనాథ్‌కు

ధన్యవాదాలు తెలిపిన గూడూరు కిషోర్ కుమార్

విశాలాంధ్ర - నాయుడుపేట : గత కొంత కాలంగా నిలిచిపోయిన బిట్రగుంట-చెన్నై ఎక్స్‌ప్రెస్ మెమో రైలు రాకపోకలను పునరుద్ధరించిన రైల్వే డి ఆర్ ఎం విశ్వనాథ్ కు తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. నాయుడుపేట రైల్వే స్టేషన్ మోడల్ గా తీర్చిదిద్దాలంటూ ఆగస్టు 22 న గూడూరు కిషోర్ కుమార్ రైల్వే డిఆర్ఎం ను కలిసి వినతి పత్రం అందజేసిన విషయం తెలిసిందే.నాయుడుపేటలో మోడల్ రైల్వే స్టేషన్ గా తీర్చిదిద్దాలని,బిట్రగుంట చెన్నై ఎక్స్‌ప్రెస్ మెమోరైలు రాకపోకలు పునరుద్ధరించాలని విషయాన్ని డిఆర్ఎం దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణం పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. డిఆర్ఎం ఇచ్చిన హామీని నెరవేరుస్తూ బిట్రగుంట చెన్నై మెమో ప్యాసింజర్ రైలు రాకపోకలు కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఈ నెల 2 వ తేదీ నుండి బిట్రగుంట చెన్నై మెమో రైలు సేవలు పునః ప్రారంభమయ్యాయి.బిట్రగుంట -చెన్నై మెమో పాసింజర్ రైలు నాయుడుపేటలో స్టాపింగ్ ఏర్పాటు చేయడంతో ఈప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జాబ్ మేళాకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, సీడాప్ , డీఆర్డీఏ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్‌లో జాబ్ మేళా నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన 7 బహుళ జాతీయ కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు చేశారు. ఇందులో భాగంగా ఈరోజు జరిగిన జాబ్ మేళాకు 157 మంది యువతీ యువకుల వివిధ కంపెనీలలో ఇంటర్వ్యూలకు హాజరవుగా 94 మంది యువతీ యువకులు వివిధ కంపెనీలలో ఉద్యోగ అర్హత పొందడం జరిగినది.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ప్రభావతి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం, డీఎస్డీఓ, ఏపీ ఎస్ఎస్డీసీ గోపికృష్ణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి సతీష్ పాల్గొన్నారు.

విజయవాడ వరద సహాయక చర్యల్లో పాల్గొన్న ఆర్డీఓ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : విజయవాడ పరిసర ప్రాంతాలలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ ప్రాంతాలలో నిరాశ్రయులకు ఫుడ్ అందించ దానికి గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో హెలి కాప్టర్లో ఫుడ్డును సప్లై చేస్తున్న స్పెషల్ డ్యూటీ మీద వెళ్లిన సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్ర ముని, నాయుడుపేట డిప్యూటీ తాసిల్దారు రాజేంద్ర తమ విధులులలో పూర్తిగా నిమగ్నమై బాధితులకు సేవలందించ దానికి సర్వం సిద్ధం అంటున్న ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారులకు పేట ప్రజలు అభినందన తెలుపుతున్నారు.

విజిలెన్స్ కౌన్సిల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా డాక్టర్ షీలా లోకనాథన్

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : అవినీతి నిరోధక విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ గా డాక్టర్ షీలా లోకనాథన్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ ఎం సామ్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. అవినీతి రహిత సమాజం, మహిళా సాధికారత కోసం వ్యూహాత్మక కార్యక్రమాలతో రాష్ట్ర వైస్ చైర్మన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. తన నియామకానికి సహకరించిన అవినీతి వ్యతిరేక మరియు విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్ డాక్టర్ ఎం సామ్ ప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ బలోపేతం కోసం సమాజ సంక్షేమంతో పాటు మహిళల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

వాటర్ వర్క్స్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ ప్రజలకు త్రాగు నీరు అందించే వేములపాలెం వద్ద జరుగుతున్న వాటర్ వర్క్స్ పనులను పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. త్వరిత గతిన పనులను పూర్తి చేసి, పట్టణ ప్రజలకు తాగు నీరు అందించాలని అధికారులను కోరారు.

సౌర విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు:కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సౌర విద్యుత్ ఉత్పత్తి, వినియోగంపై నెడ్ క్యాప్ డెవలప్మెంట్ అధికారి దిలీప్ కుమార్ రెడ్డి తో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సౌర విద్యుత్తు ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు కేంద్రం పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పథకం ను జిల్లాలో అమలుపరచడానికి ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. 7 గురు సభ్యులతో కూడిన కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్ పర్సన్ గా, ఆరుగురు మెంబర్లుగా జిల్లా పరిషత్ సీఈఓ, లీడ్ బ్యాంక్ మేనేజర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్పీడీసీఎల్ జిల్లా అధికారి, నెడ్ క్యాప్, ఇతర సిబ్బందితో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సదరు కమిటీ పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలి యోజన అమలును పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులు స్వయంగా తామే తమ ఇంటిపై భాగంలో సౌర విద్యుత్ తయారు చేసుకునే, వినియోగించుకునే వెసులుబాటును కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ కల్పిస్తూ ప్రోత్సహిస్తోందని తెలిపారు. అందుకు ఆసక్తి గలవారు దరఖాస్తును పీఎం సూర్య ఘర్ పోర్టల్‌లో అప్లై చేసుకోవాలని తెలిపారు. ఒక కిలో వాట్ కు 30 వేల రూపాయలు, రెండు కిలో వాట్లకు 60 వేల రూపాయలు, మూడు కిలో వాట్లు ఆ పైన యూనిట్లకు 78 వేల రూపాయలు కేంద్రం నుంచి సబ్సిడీ వినియోగదారుని ఖాతాలో నేరుగా జమ అవుతుందన్నారు.100 కిలో వాట్లు పైబడిన ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్‌వీవీఎన్, నెడ్ క్యాప్ ఫేజ్ -1 లో సౌర విద్యుత్తు ప్లాంట్లు అమర్చడానికి సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. మోడల్ సోలార్ విలేజ్ కోసం 5000 జనాభా ఉన్న 5 గ్రామాలను తీసుకొని వాటిని సోలార్ గ్రామాలుగా తీర్చి దిద్దే ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

పర్యాటక కేంద్రంగా మాధవమాల

కొయ్య బొమ్మల భౌగోళిక గుర్తింపునకు అధ్యయన బృందం పరిశీలన

విశాలాంధ్ర -తిరుపతి: భవిష్యత్తులో మాధవమాల గ్రామం పర్యాటక కేంద్రంగా గా తయారు కాబోతుందని జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జి ఐ) బృందం సభ్యులు పేర్కొన్నారు.కొయ్య బొమ్మలు భౌగోళిక గుర్తుంపుకు అధ్యయనం చేయడానికి ఏర్పేడు మండలంలోని మాధవమాల గ్రామంలో ఉన్న బాలాజీ వుడ్ కార్వింగ్ సంస్థను జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జి ఐ) అధికారులు శుభజిత్ సాహ, శ్రీవస్తవ రాట సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాధవమాల గ్రామంలో కళాకారులు తయారు చేస్తున్న కొయ్య బొమ్మలను దేశవ్యాప్తముగా గుర్తింపు పొందడానికి, జి ఐ ట్యాగ్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఇప్పటికే మాధవమాల గ్రామంలో తయారు చేస్తున్న కొయ్య బొమ్మలు దేశవ్యాప్తంగా గుర్తింపును తీసుకొచ్చాయని తెలిపారు .అలాగే కళాకారులు తయారు చేసిన బొమ్మలను మార్కెట్ దరకంటే ఎక్కువుగా అమ్ముకోవడానికి జి ఐ దోహదపడుతుందని తెలిపారు. వంద రూపాయలు మార్కెట్లో అమ్మే బొమ్మను జిఐ పొందడంతో 120 రూపాయలకు అమ్ముకోవచ్చని పేర్కొన్నారు.. దీంతో పర్యాటకం కూడా మెరుగుపడుతుందని, తద్వారా అనేక మంది యాత్రికులు, పర్యాటకులు వంటి వారు నేరుగా వచ్చి కొయ్య బొమ్మలు కొనడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతో రానున్న రోజుల్లో మాధవమాల గ్రామం పర్యాటక కేంద్రంగా గా మారబోతుందని అభిప్రాయ పడ్డారు..ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటివరకు భౌగోళిక గుర్తింపు కలిగినవి 18 సంస్థలు మాత్రమే ఉన్నాయని, ఇప్పుడు మాధవమాలను జి ఐ గా గుర్తించాలని ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి ఇక్కడికి రావడం వచ్చామని తెలిపారు. ఇక్కడ పరిస్థితులు క్షుణ్ణంగా విచారించి జి ఐ కి సిపారుసు చేయడం జరుగుతుందని తెలిపారు. జి ఐ గుర్తింపుతోపాటు క్యూ ఆర్ కోడ్ హస్త కళాకారులు తయారు చేసిన కొయ్య బొమ్మలపై ఉంచడం ద్వారా కళాకారుడు నేరుగా కొయ్య బొమ్మలు అమ్ముకోవచ్చని,తద్వారా కళాకారులు ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. తిరుమల లడ్డు తయారీ విధానంలో కూడా తమ సంస్థ ద్వారా జిఐను అందించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాలాజీ వుడ్ కార్వింగ్ సంస్థ ప్రమోటర్ కృష్ణ మూర్తి, సంస్థ అధ్యక్షులు లోకనాదం ఆచారి, కార్యదర్శి రాజాచ్చరి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మారినా అంగన్వాడీల కష్టాలు తీరలేదు



విశాలాంధ్ర-తిరుపతి సిటీ: రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడినా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కావడంలో తీవ్రమైన నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉందని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ ఆరోపించారు. ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో అంగన్వాడీలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొన్నారని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టిన షరతులన్నింటిని యథాతథంగా అమలు చేస్తూ అంగన్వాడీల సమస్యలు పెరగడానికి కారకులయ్యారని ఆమె ఆరోపించారు.

అకాల వర్షానికి తగిన సహాయమందించాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : అకాల వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఏపీలో ప్రధాన నగరమైన విజయవాడ పరిసర ప్రాంతాలలో కృష్ణాజిల్లా, భారీ వర్షాలతో అతలాకుతలం అయింది. అకాల వర్షంతో జనజీవనం స్తంభించిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు తగిన సహాయమందించాలని తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఆలత్తూరు గ్రామానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఐ.సుబ్రహ్మణ్యం కు సుమారు పదివేల రూపాయిలు చెక్కు ను వరద సహాయనికి అందించారు. డిప్యూటీ తహసిల్దార్ చంద్రబాబు నాయుడు, 10.000 రూపాయిలు చెక్కును అందుకున్నారు.

వరద సహాయ చర్యలకు

బయలుదేరిన సత్యవేడు కార్మికులు

విశాలాంధ్ర-సత్యవేడు: విజయవాడలో వరద సృష్టించిన విలయతాండవం నేపథ్యంలో అక్కడ సహాయక చర్యలో పాల్గొనేందుకు సత్యవేడు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల పలువురు బయలుదేరారు.మంగళవారం ఉదయం గ్రామ సర్పంచ్ మంజుల రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం నుంచి ఆరూరు సెక్రటరీ హరీష్ నేతృత్వంలో పారిశుద్ధ కార్మికులు భాస్కర్, పోలయ్య,శ్రీను, నవీన్ కుమార్ బృందం ప్రత్యేక వాహనం ద్వారా విజయవాడకు బయలుదేరి వెళ్లారు.అయితే వరద సహాయక చర్యలు ముమ్మరం చేసి వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రం నలుమూలల నుంచి పారిశుద్ధ కార్మికులను విజయవాడకు రప్పిస్తున్నారు.ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాలతో వరద సహాయక చర్యల్లో మేము సైతం అంటూ సత్యవేడు మేజర్ పంచాయతీ పారిశుద్ధ కార్మికులు విజయవాడకు బయలుదేరి వెళ్లారు

ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

విశాలాంధ్ర -గూడూరు : గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు సరి కాదు అని గూడూరు టీడీపీ నాయకులు పేర్కొన్నారు.మంగళవారం గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని పేర్కొన్నారు. లేకపోతే భారీ మూల్యం చెల్లించు కోవలసి వస్తుంది అన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు బిల్లు చెంచు రామయ్య , ఇజ్రాయెల్ , రహీమ్ , వాటం బెడు శివ కుమార్ , మల్లికార్జున్ రెడ్డి , పట్టాభి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా జనసేన ఉంటుంది: ఆరణి మదన్

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: చంద్రగిరి నియోజకవర్గం అనుప్పల్లిలో జన సైనికుడు గోపి తల్లి తండ్రులకు జేఎంసీ ట్రస్ట్ నుంచి లక్ష రూపాయల చెక్ను ఆరణి మదన్ అందించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలకు ఫ్లెక్సీ లు కడుతుండగా విద్యుత్ షాక్ కు గురై గోపి మృతి చెందగా మధు అనే యువకుడికి గాయాలయ్యాయి. కాగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు రుయా ఆస్పత్రిలో బాధితులను పరామర్శించి గోపి కుటుంబానికి వ్యక్తిగతంగా లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించారు. దీనికి అనుగుణంగా ఆరణి మదన్ గోపి అంతిమ యాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం గోపి తల్లి రాజేశ్వరి, తండ్రి దామోదరం లకు లక్ష రూపాయల చెక్ అందించారు. అన్నివిధాలా అండగా ఉంటామని గోపి తల్లితండ్రులకు ఆరణి మదన్ భరోసా ఇచ్చారు. జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ తరుపున ఇప్పటికే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో జనసేన చంద్రగిరి ఇంచార్జీ దేవర మనోహర్, తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిణి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-చిట్టమూరు: మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గణపతి కిషోర్ నాయుడు చేతులమీదుగా మల్లాంలో వెలిసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను కిషోర్ నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషోర్ నాయుడు మాట్లాడుతూ సెప్టెంబర్ 13వ తారీకు నుండి వినాయక పూజతో మొదలయ్యి 24 వ తారీకు ఏకాంత సేవ ఉంజల్ సేవతో ముగియనున్నట్లు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఒక్కరు తరలి వచ్చి మొక్కులు తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారావు,కామిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి,ఎస్ కే రషీద్ సాహెబ్, చెంచు రామయ్య ఆచారి, ఎల్లసిరి నాగార్జున, బందిల అంకయ్య, దొడ్డగ వెంకటరమణ,బి కృష్ణారెడ్డి, గిరి నాయుడు పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యక్ష రాజకీయాలలో లేని వారిని విమర్శించటం దారుణం

టిడిపి సీనియర్ నాయకులు ఉచ్చూరు

విశాలాంధ్ర-చిల్లకూరు: గత మూడు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ కోసం అభిమానంతో చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, ప్రత్యక్ష రాజకీయాలలో లేనప్పటికీ గూడూరు మరియు సూళ్లూరుపేట నియోజకవర్గాలలో అభ్యర్థులు ఎవరైనప్పటికీ వారి విజయం కోసం తనవంతు కృషి చేసిన తమ నాయకులు కొండేపాటి గంగాప్రసాద్ ను, యంయల్ సి మేరిగ మురళీధర్ విమర్శించడం దారుణం అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్రెడ్డి మంగళవారం చిల్లకూరులో జరిగిన విలేకరుల సమావేశంలో నిశితంగా విమర్శించారు. ఏదిఏమైనా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అని సునీల్ కుమార్ శాసనసభ్యులని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు గూడూరు సర్వతోముఖాభివృద్ధికి, సుపరిపాలనతో ముందుకు పోతున్నారు అని గుర్తు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, మండల పార్టీ కార్యదర్శి చిరంజీవి, నియోజకవర్గ నాయకులు దాసరి శైలజ మరియు మండల తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలపై సమావేశం

విశాలాంధ్ర-కోట: ఆటో కార్మికుల సమస్యలపై మంగళవారం సిపిఐ విద్యానగర్ శాఖ ఆధ్వర్యంలో శేషయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్,నియోజకవర్గ కార్యదర్శి జి సతీష్ కుమార్ ఏఐటియు నియోజకవర్గ కార్యదర్శి కే నారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆటో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈకార్యక్రమంలో యూనియన్ సభ్యులు భాస్కర్,శ్రీనాథ్,గిరి,నాగేంద్ర రాజు నజీర్ బాయ్,అనిల్,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులను అదుకోవాలంటు ఆర్డీఓకు వినతి

విశాలాంధ్ర - తడ : గత 40ఏళ్లుగా తడ కండ్రిగ బజారులో రోడ్డు మార్జిన్ పై వ్యాపారాలు చేసుకుంటూ పొట్ట నింపుకుంటున్న వ్యాపారస్తుల కు వ్యాపారం చేసుకునేందుకు స్థలం చూపించి ఆదుకోవాలని మంగళవారం సూళ్లూరుపేట ఆర్డీ ఓ కార్యాలయంలో ఏఓ రవికుమార్కు సీపీఐ పార్టీ నాయకులు చిరు వ్యాపారస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. తడ కండ్రిగ బజారులో రోడ్డు మార్జిన్ పై వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారస్తుల ను రోడ్డు విస్తరణ అధికారులు రోడ్డు మార్జిన్ లో గల వ్యాపార స్తులను కాళీ చేయనున్నట్లు తెలియడంతో జిల్లా సీపీఐ కార్యదర్శి మురళీ ఆధ్వర్యంలో చిరువ్యాపరస్తులు వినతి పత్రాన్ని అందజేసి మాకు తడలో తగిన స్థలం చూపించాలని కోరారు .ఈ కార్యక్రమం లో సీపీఐ సీనియర్ నాయకులు మోదుగుల పార్థసారథి, సీపీఐ పార్టీ నియొజకవర్గ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, ఆంభాకం చిన్నరాజ్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు శ్రీనివాసులు, తడ మండల అధ్యక్షులు కారూరు కుమార్ తడ కండ్రిగ బజారు లోని చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-పాకాల : పాకాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి సహకరించాలని పాకాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం పాకాల మండలంలోని దామలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ పాకాల మండలంలోని పాకాల దామలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రవిరాం, ఎంపీడీవో ప్రభాకర్, జడ్పిటిసి పద్మజా రెడ్డి, ఎంపీపీ లోకనాదం, వైస్ ఎంపీపీ నాగూర్ బి రహీం, దామలచెరువు సర్పంచ్ సునీత, ఎంపీటీసీ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర -పిచ్చాటూరు : పిచ్చాటూరుకు చెందిన జగన్నాథం, రమ్య దంపతుల కుమారుడు జయచంద్ర(11) కామెర్ల వ్యాధితో తిరుపతిలోని వైష్ణవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం తిరుపతిలోని వైష్ణవి ఆసుపత్రికి చేరుకొని విద్యార్థి జయచంద్రను పరామర్శించారు. అనంతరం హాస్పిటల్ చీఫ్ డాక్టర్ మునిశేఖర్ తో మాట్లాడి విద్యార్థి జయచంద్రకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.విద్యార్థి త్వరగా కోలుకుని బడికి వెళ్లి చక్కగా చదువుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

చెరువు కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-తిరుపతి: మడిబాక చెరువు కబ్జాదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏర్పేడు మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాయప్పనేని మల్లికార్జున్ నాయుడు కలెక్టరకు ఫిర్యాదు చేశారని మంగళవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ఆక్రములకు గురవుతుందని ఆక్రమణలను తొలగించి చెరువును కాపాడాలని కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేశానని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ను కలిసి విన్నవించుకున్నారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో అక్రమార్కులు చెరువును కబ్జా చేశారని పేర్కొన్నారు. చెరువును సర్వే చేపట్టి ఆక్రమణలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ వీలైనంత త్వరగా మడిబాక చెరువును సర్వే చేపట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మా పొలాలకు దారి ఎటు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని తమిళనాడు సరిహద్దు లోగల చలి చీమలపల్లి గ్రామస్తుల వ్యవసాయ భూములకు సుమారు 400 ఎకరాలకు దారి చూపాలంటూ గ్రామస్తుల విన్నపము మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి చలి చీమలపల్లి గ్రామ పరిసరాలలో నూతనంగా ఏర్పాటుచేసిన నేషనల్ ఎక్స్ప్రెస్ హైవే పక్కనున్న భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ రామ్ సాయి, వీఆర్వో రఘు, సర్వేయర్ సుసేందర్ పాల్గొని చలి చీమల పులి రైతులకు తగు న్యాయం సకాలంలో చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

సామాజిక సేవా మూర్తులకు ఘన సత్కారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నాగమల్లి కృష్ణ మూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగమల్లి కృష్ణ మూర్తి 10వ వర్ధంతి సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమంలో పునీతు లైన ప్రముఖులను మంగళవారం ఘనంగా సత్కరించారు. శ్రీకాళహస్తి పట్టణం తెలుగు గంగ కాలనీలో గల సరస్వతీబాయి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బృందా అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దులు గారి జయబాబు విచ్చేశారు. ఈ సందర్భంగా పి భూలక్ష్మి, అమ్మ అనాధ మహిళ వృద్ధాశ్రమం, శివనాథపురం కె .దామోదరాచారి, చిత్తూరు.(కవి, చిత్రకారులు గరికపాటి రమేష్ బాబు, నవ భారత్ యువజన సంఘం కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు, వ్యవస్థాపకులు పౌర సంక్షేమ సంస్థచంద్రశేఖర్, శాస్త్రవేత్త, శ్రీకాళహస్తి ధర్మి చంద్ అశోక్ కుమార్ జైన్, జైన్ సంఘం అమరావతి, పిల్లారి ఫౌండేషన్, శ్రీకాళహస్తి గోపి, యువతరం సేవా సమితితో పాటు మరికొందరిని నాగమల్లి కృష్ణమూర్తి ఫౌండేషన్ వ్యవస్థా పకులు నాగమల్లి రాజశేఖర్ సన్మానించారు. వారి సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అంజూరు చక్రధర్, అంజూ రు దినకర్ , మైనంపాటి చలపతి, గోపాలకృష్ణ, సునీల్, లేఖనాదం, ఆర్ఎంపి డాక్టర్ దినేష్, ఝాన్సీ, సునీత, ముని భూషణ, పద్మజ, శ్రీనివాసులు, మల్లికార్జున, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని వీర భద్రుని ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మురు ముని మోహన్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి మంగళవారం క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమం చేపడుతున్నమన్నారు. దాతల సహకారం మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమానికి దాతలుగా మహేష్ కుమార్, శైలజ దంపతులు వ్యవహరించారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని గ్రామదేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి యార్, కార్యదర్శి చంద్రశేఖర్, యువత భక్తులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్‌లోని ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిధిలోని ఎగువరాజుపాళెం గ్రామంలో సిపిఐ శాఖ సమావేశం వడ్డిపల్లి చెంగయ్య అధ్యక్షతన జరిగింది. సిపిఐ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యుడు చీపినేటి ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామంలో అగ్రిగోల్డ్ కంపెనీ వారు అక్రమంగా ప్రభుత్వ భూములను కలుపుకుని ఉన్న విషయం సమాచార హక్కు చట్టం ద్వారా వెలికి తీస్తున్నామని, ఆ ప్రభుత్వ భూములను భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయడం తధ్యం అని సమావేశంలో తెలిపారు. అలాగే గురువారం సిపిఐ ఆధ్వర్యంలో గూడూరు సబ్-కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్య క్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నిత్యావసరాల ధరలు తగ్గించాలని, రేషను కార్డులు మరియు ఫించన్లు మంజూరు కు మరియు ప్రజాసమస్యల పరిష్కారం కోసం చేస్తున్న దర్నాలో రాష్ట్ర సిపిఐ నాయకులు రామానాయుడు, జిల్లా సిపిఐ కార్యదర్శి మురళి తదితరులు పాల్గొంటారని, ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. గూడూరు నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, మండల కార్యదర్శి రమేష్, శాఖ సభ్యులు బండి వెంకటరమణయ్య, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

డివి సత్రంలో 38.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

విశాలాంధ్ర- దొరవారిసత్రం : దొరవారి సత్రం మండల పరిధిలో38.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు వ్యవసాయ గణాంక అధికారి (ఏఎస్ఓ) మోహన్ రావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం రాత్రి 8. 30 నిమిషాల నుండి మంగళవారం ఉదయం 8:30 వరకు పడిన వర్షపాతాన్ని ఆధారంగా వర్షపాతం నమోదు చేశామని ఆయన అన్నారు.

వారపు సంతలో రైతుల అగచాట్లు...?

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం తో మండలంలోని చవటగుంట వారపు సంతలో రైతుల అగచాట్లు వర్ణనాతీతం గా మారుతోంది. గతంలో డీఆర్డీఏ సౌజన్యంతో సుమారు 15 లక్షల వెచ్చించి వారపుసంత గదుల సముదాయం నిర్మించి అప్పటి ఎమ్మెల్యే గుమ్మడి కుతూహలమ్మ ప్రారంభించారు.అయితే ఆ నిర్మాణ సముదాయం ను వాడుకలోకి తీసుకురాలేకపోవడం వెనుక ఆంతర్యం ఏంటో పెరుమళ్లకెరుక.ఇదిలా ఉండగా గత వైకాపా హయాం లో 50 లక్షలు వెచ్చించి మరో చోట సంత సముదాయం గదులు నిర్మించి అప్పటి డిప్యూటీ సిఎం నారాయణ స్వామి ప్రారంభోత్సవం చేశారు. ఆ సముదాయం కూడా వాడుకలోకి తీసుకురావడం లో పంచాయతీ అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చవటగుంట లో మంగళవారం జరిగిన వారపు సంత రహదారిపై నిర్వహించారు.వర్షం పడడం తో రైతుల కూరగాయలు కొట్టుకుపోయాయి.చాలా వరకు తడిసి ముద్దవడం తో రైతులు లబోదిబోమంటున్నారు. ఇకనైనా జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు

ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు తగదు

విశాలాంధ్ర-కోట: గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు తగదని కోటమండల టీడీపీ కన్వీనర్ సర్వోత్తమ్ రెడ్డి పలువురు నాయకులు హెచ్చ రించారు. ఈసందర్బంగా మంగళ వారం తన నివాసం వద్ద విలేకరుల సమా వేశంలో సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ తమ నాయకుడు విద్యార్థి దశ నుండి క్రమశిక్షణతో ఎంతో కష్టపడి మున్సిపల్ చైరన్, శాసన సభ్యుడు స్థాయికి ఎదిగారని అటువంటి మా నాయకునిపై అంతా దోచేస్తున్నాడని ఎమ్మెల్సీమేరిగ. మురళి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మోహన్ రెడ్డి తూపిలి రాధాకృష్ణారెడ్డి,జలీల్ అహ్మద్,కందలి బాలకృష్ణయాదవ్, చంద్రశేఖర్, మర్రిపోలయ్య,మర్రి అనిల్,మురళి,చంగల్ రావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భర్త హత్యకేసులో భార్యకు జీవితఖైదు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: కట్టుకున్న భర్తను హత్య చేసిన కేసులో ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన తిరుపతి జిల్లా రేణిగుంట బుగ్గ వీధిలో కాపురం ఉంటున్న ఎస్.వసుంధరకు జీవిత ఖైదీ శిక్ష విధిస్తూ తిరుపతి 4వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి అర్చన తీర్పు చెప్పారు. కేసు వివరాల మేరకు 2022 జనవరి 20న ఉదయం 10 గంటలకు తన భర్త తలను నరికి మొండెంను వేరు చేసి తలను ఓ ప్లాస్టిక్ కవర్‌లో పెట్టుకుని రేణిగుంట పోలీస్ స్టేషన్ లో స్వయంగా లొంగిపోయింది. తన భర్త రవిచంద్ర సూరి తనను, మానసిక వైకల్యంతో బాధ పడుతున్న కుమారుడి బాగోగులు పట్టించుకోకుండా పర స్త్రీల వ్యామోహంతో తిరిగే వాడని తెలిపింది. రోజూ గొడవపడేవాడని, ఈ నేపథ్యంలో భర్తను తానే స్వయంగా హత్య చేసినట్లు కోర్టులో అంగీకరించడంతో నిందితురాలికి శిక్ష ఖరారు చేశారు. శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించారు. కేసు నిరూపణకు విశేష కృషి చేసిన రేణిగుంట పోలీసులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు.

మేరుగా..చౌకబారు విమర్శలు మానుకో

ప్రజా మద్దతు లేని నువ్వా.. సునీలన్నను విమర్శించేది: గణపర్తి కిషోర్ నాయుడు

విశాలాంధ్ర-చిట్టమూరు: దొడ్డి దారిలో సంపాదించిన పదవితో పైశాచిక ఆనందం పొందుతూ,ప్రజా మద్దతుతో గెలుపొందిన పేదల పక్షపాతి,ప్రజా నాయకుడు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ను విమర్శించే స్థాయి నీది కాదని ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ ను ఉద్దేశించి తెలుగు దేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఘాటైన విమర్శలు చేశారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు,గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త,తెలుగు దేశం పార్టీ నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్ లపై చేసిన వ్యాఖ్యలు అనుచితమైనవని ఖండించారు. శనివారం ఆ పార్టీ చిట్టమూరు మండల కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మేరుగ మురళీధర్ వ్యాఖ్యలపై తీవ్ర పదజాలంతో విమర్శించారు.మైకు దొరికింది కదా అని అవాకులు, చవాకులు మాట్లాడితే ఊరుకోమని మెట్టులో 700 కోట్ల రూపాయలు విలువైన ఇసుక దోపిడీ గురైందని సొంత నాయకులు విమర్శలు చేస్తే అవమానాలకు గురి చేసిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు.వర్షాలు, వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజానీకానికి అడుగడుగునా అండగా నిలచి, సేవలందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు చేసే మీరు ఐదేళ్లలో ఏం చేశారో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పనిచేసి,ప్రజా పాలనకు పునరంకితమై పనిచేస్తున్న పాశం సునీల్ కుమార్ పై విమర్శలు తగదన్నారు.ప్రజాక్షేత్రంలో క్షేత్ర స్థాయిలో పనిచేసి,పార్టీ విజయానికి కృషి చేసిన గంగా ప్రసాద్ ఏనాడు ప్రత్యక్ష రాజకీయాల జోలికి వెళ్లలేదన్న విషయాన్ని మేరుగ గుర్తుంచుకోవాలన్న కిషోర్ నాయుడు తెలంగాణ రాజకీయ నాయకులంటూ పరోక్షంగా గంగా ప్రసాద్ పై చేసిన వ్యాఖ్యలకు దీటు గా సమాధానం ఇచ్చారు. .ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి సూచనలు,సలహాలు ఇస్తే స్వీకరిస్తామని,చౌకబారు విమర్శలు మాని హుందా రాజకీయాలు చేయాలని కిషోర్ నాయుడు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుంపర్ల చిన్నారావు,కామిరెడ్డి సునీల్ రెడ్డి,దువ్వూరు సాయి మౌలి రెడ్డి,బసివిరెడ్డి కృష్ణారెడ్డి, ఆరూరు గిరిబాబు నాయుడు, ఎస్.కె రషీద్,ఎల్లసిరినాగార్జున కాపులూరు చెంచురామయ్య ఆచారి, దొడ్డగ వెంకట రమణయ్య, కల్లూరు మణి పలువురు పాల్గొన్నారు.

రాయితీ విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని కందూరు రైతు సేవా కేంద్రం వద్ద ఉలవల విత్తన పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ప్రత్యామ్నాయ పంటగా ఉలవలు రాయితీ విత్తనాల పంపిణీ చేయడం జరిగింది. 80% శాతం రాయితీ తో ప్రారంభించారు. ఉలవలు కావలసిన రైతులు తమ రైతు సేవా కేంద్రం ఇంచార్జిలను నేటి నుంచి కలిసి తమ యొక్క ఆధార్ కార్డు, పాస్ బుక్ జిరాక్స్ లను అందచేయవలెను. బయోమెట్రిక్ పద్ధతిలో విత్తనాలను తీసుకొనవలెనని వ్యవసాయ అధికారి వై. సుధాకర్ తెలిపారు. ఉలవలు విత్తనాలు (ఒక కేజీ) పూర్తి ధర రూ. 87/- . రూపాయలుగా ఉండగా ప్రభుత్వ రాయితీ రూ.69.60/- తో నిర్ణయించడం జరిగింది. రైతు వాటా రూ.17.40/- చెల్లించి తీసికొనవలెను. ఉలవ విత్తనాలు 10 కేజీల రైతు వాటా ధర :రూ.174/- ప్యాకెట్ రూపంలో రైతులకు ఇవ్వడం జరుగుతోంది. 10 కేజీల ఉలవ విత్తనాలు 1 ఎకరా పంట సాగుకి సరిపోతుంది. ఈ ఉలవలు మండలంలో సాగు కాని పంటల విస్తీర్ణం ఆధారంగా కేటాయించడం జరిగింది. ఉలవ పంటను తక్కువ ఖర్చుతో సాగు చేయవచ్చు. తక్కువ నీరు అవసరం. భూసారం కూడా మెరుగు పడుతుంది. గ్యారెంటీ దిగుబడిని కూడా పొందవచ్చు అని సోమల వ్యవసాయ అధికారి తెలిపారు.

ఎమ్మెల్యే చొరవతో ఎస్సి హాస్టల్‌కు నిధులు మంజూరు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణ వనం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విజ్ఞప్తి మేరకు నారాయణవనం ఎస్సీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ మరమ్మత్తులకు జిల్లా కలెక్టర్ రూ.10.90 లక్షలు మంజూరు చేశారు.మంగళవారం ఉదయం తిరుపతి లోని కలెక్టర్ కార్యాలయంలో సంక్షేమ శాఖ డిడి చెన్నయ్య ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కలిశారు. ఈ సందర్భంగా డిడి చెన్నయ్య నారాయణవనం ఎస్సీ హాస్టల్ కు రూ.10.90 లక్షలు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యేకు తెలిపారు.గత వారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, సంక్షేమ శాఖ డిడి చెన్నయ్య తో కలిసి నారాయణవనం ఎస్సీ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసి సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సదరు హాస్టల్ మరమ్మత్తులకు రూ.10.90 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది.పేద పిల్లల వసతులకు నిధులు మంజూరు చేసిన కలెక్టర్, సంక్షేమశాఖ డీడీకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని మిగిలిన సంక్షేమ హాస్టళ్ల మరమ్మత్తులకు కూడా త్వరలో నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు

జగన్ వరద రాజకీయాలు మానుకోవాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పాలనాకాలంలో విపత్కర పరిస్థితులలో బాధితుల సహాయార్థం తాడేపల్లి ప్యాలెస్ దాటి ఏనాడూ బయటకు రాని జగన్ రెడ్డి, ఈనాడు విజయవాడ వరదల విషయంలో చేస్తున్న వరద రాజకీయాలు మానుకోవాలని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు విమర్శించారు. అధికారంలో ఉన్నన్నాళ్ళు ప్యాలెస్‌లో కూర్చొని బాతాఖాని పెట్టుకోవడం, బయటకు వెళ్ళాలంటే పచ్చని చెట్లు నరకడం, కొద్దిపాటి దూరానికి కూడా పరదాల మాటున ప్రయాణించడం, విపత్తులు సంభవించినప్పుడు విహంగ వీక్షణ చేసి ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ ఐదేళ్ల పాలనను ముగించిన జగన్ రెడ్డికి చంద్రబాబు నాయుడు గారి చిత్తశుద్ధిని శంకించే అర్హత లేదని విమర్శించారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు ముస్నేరు, బుడమేరు వంటి వాటికి చరిత్రలో ఎన్నడూ లేనంతగా వచ్చిన వరద ప్రవాహంతో అతలాకుతలమైన ప్రజలకు అండగా నిలబడి రేయింబవళ్ళు సహాయక చర్యలలో అవిశ్రాంతంగా పనిచేస్తున్న చంద్రబాబు ప్రభుత్వంపై వైసిపి నాయకులు చేస్తున్న చౌకబారు విమర్శలు వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు చింతగింజల సునీల్, శివ, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, సులేమాన్, షేక్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లోని ప్రగతి ఆఫీస్ నందు రమేష్ బేకరీ అధినేత రమేష్ జన్మదినం సందర్భ ంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం 50 మంది నిరుపేద మహిళలకు చీరలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ రమేష్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో ప్రగతి సేవా సంస్థ ద్వారా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండి ధనుంజయ రెడ్డి, సెక్రటరీ జి చంద్రశేఖర్, ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ యమహా సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులు వాకటి రామ్మోహన్‌రావు , శ్రీనివాసులు, పాల్గొన్నారు.

గురుబ్రహ్మ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రదానం

విశాలాంధ్ర - పుత్తూరు :రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ వారు నగరి నియోజకవర్గంలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉత్తమ సేవలందించే ఉపాధ్యాయులలో విశేష కృషి చేసిన కొంతమందిని గుర్తించి వారికి గురుబ్రహ్మ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందిస్తున్నట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల, కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ మొర్రిమేకల దేవరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం పుత్తూరులోని వివిఎన్ కళ్యాణ మండపము నందు సాయంత్రం 4 గంటలకు మొదలవుతుందని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ హాజరవుతారు. అతిథులుగా తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్ ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు నగరి నియోజకవర్గ మండల విద్యాశాఖ అధికారులు హాజరవుతారని పురస్కారానికి ఎంపికైనటువంటి సన్మాన గ్రహీతలు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

ఉపాధ్యాయుల క్రీడాపోటీలు

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలను గూడూరు మండల విద్యాశాఖాధికారులు డి. సనత్ కుమార్ పి. కాంచన ప్రారంభించారు.ఉన్నత పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు షాట్ పుట్ మీటర్ల పరుగు పందేలు లక్కీ కార్నర్ త్రో బాల్ మొదలైన పోటీలు జరిగాయి. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఉపాధ్యాయ దినోత్సవం రోజున బహుమతులు అందజేయడం జరుగుతుంది.

రైతులకు రాయితీపై ఉలవ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - చిత్తూరు : రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీ పై ఉలవ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిణి అమృత మరియు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ఆనంద్ లు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు రైతులకు 80 శాతం రాయితీపై ఉలవలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ఉలవ విత్తనాలు అవసరమైన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం తో పాటు ఆధార్ కార్డు మరియు మొబైల్ నెంబరు జెరాక్సు కాపీలతో బుధవారం ఉదయం పది గంటలకు మిట్టపల్లి రైతు సేవా కేంద్రానికి చేరుకోవాలని కోరారు పది కేజీల బ్యాగు 80 శాతం రాయితీ తో 174/- రూపాయలు మాత్రమే రైతులు జమ చేయాలని సూచించారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు చలపతి, మేజర్ గ్రామ పంచాయతీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, ఆదిల్ బాషా, మరియు మండల వ్యవసాయ శాఖ అధికారిణి అమృత, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-తడ : ఈ నెల 5 వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తడ ఉన్నత పాఠశాల ఆవరణం లోని మైదానం లో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. మండలం లోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని లు ఈ ఆటల పోటీలలో పాల్గొన్నారు.ఈ ఆటల పోటీలను తడ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ప్రారంభించారు .ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బహుమతి ప్రధానోత్సవం జరుగనుంది.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలము రాసనపల్లి ప్రభుత్వ పాఠశాలలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా పిల్లలకు భోజనం ఏర్పాటు చేసి తరువాత పిల్లలకు పుస్తకాలు మరియు పిల్లలకు కావాల్సిన స్టేషనరీ ఇవ్వటం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎం.ఈఓ. గణపతి, జనసేన సీనియర్ నాయకులు యన్. దయారామ్, చిత్తూరు జిల్లా కార్యదర్శి దేవినేని యశ్వంత్, గుడిపాల మండల అధ్యక్షుడు ఎన్ హేమాద్రి నాయుడు, శరత్, సంయుక్తా కార్యదర్శి దేవినేని భరత్ , సమ్యుక్త కార్యదర్శి పవన్ బోయపాటి పవన్, 34 వ వార్డు వీరమహిళ జయంతి, కేశవులు, రూరల్ మండల అధ్యక్షుడు బాల కృష్ణ , కపిల్ పాల్గొన్నారు. అలాగే చీలాపల్లి సర్పంచ్ అరుణ్ కుమార్, మాజీ ఎంపిటీసీ పీటర్, టిడిపి ముఖ్య నాయకులు రవీంద్ర నాయుడు, గురు స్వామి నాయుడు, జ్యోతీశ్వర నాయుడు,వెంకటాద్రి నాయుడు,రాజేంద్ర నాయుడువిచ్చేసి సభను విజయవంతం చేశారు.

పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం :సిడిపివో

విశాలాంధ్ర-తొట్టంబేడు: పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం లభిస్తుందని శ్రీకాళహస్తి సీడీపీవో శాంతిదుర్గ చెప్పారు. తొట్టంబేడు మండలం రామచంద్రాపురంలోని అంగన్ వాడీ కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాంతిదుర్గ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రతి యేటా పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా ఈ మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్ వాడీ కేంద్రాల పంపిణీ చేసే పౌష్టికహారాన్ని గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తారన్నారు. గర్భవతులు, బాలింతలకు రక్తహీనత రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లల బరువు తగ్గకుండా చూడాలన్నారు. గర్భవతులుగా ఉన్న సమయంలో వైద్యుల సూచనలు పాటిస్తూ సరైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతలు విటమిన్లు బాగా ఉండే ఆహారం తీసుకోవాలని సీడీపీవో శాంతిదుర్గ సూచించారు. పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటే మంచి సమాజం నిర్మాణం అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. గర్భవతులు, బాలింతలు తమ ఆరోగ్య సలహాల కోసం వైద్య సిబ్బందితో పాటు అంగన్ వాడీ సిబ్బందిని కూడా సంప్రదించవచ్చన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ఐసీడీఎస్ పని చేస్తోందని శాంతిదుర్గ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజరు రాజేశ్వరి, అంగన్ వాడీ కార్యకర్తలు సురేఖ, మునిలక్ష్మి, కౌసల్య, అర్చన, అంగన్ వాడీ సహాయకురాలు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో

యాజమాన్య కమిటీ దే కీలక పాత్ర

విశాలాంధ్ర - పాకాల : పాఠశాలల అభివృద్ధిలో పాఠశాల యాజమాన్య కమిటీలదే కీలక పాత్ర అని మండల విద్యాశాఖాధికారి బాబ్జి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పాఠశాలల్లో కొత్తగా ఎన్నికైన కమిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ మరియు గ్రామ సచివాలయ సంక్షేమ విద్యా సహాయకులకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బాబ్జి, లింగయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాబ్జి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో, మౌలిక వసతులను మెరుగుపరుచు కోవడంలో కమిటీ చాలా ముఖ్య భూమిక పోషించాలన్నారు.కమిటీ సభ్యులు ప్రతి రోజూ పాఠశాలకు వచ్చి పాఠశాలలో అమలయ్యే మధ్యాహ్న భోజనం నాణ్యతను , మరుగుదొడ్ల పరిశుభ్రంగా ఉన్నాయా లేదో పరిశీలించాలన్నారు. ఇదే కాకుండా విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు.హాజరు అయ్యేటట్లు చూడాలని పేర్కొన్నారు. పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాల్లో విధిగా పాల్గొని తమ వంతు సాయం చేయాలని కోరారు. మండల విద్యాశాఖాధికారి లింగయ్య మాట్లాడుతూ పాఠశాల పరిధిలోని దాతలను,పాఠశాల పూర్వ విద్యార్థులను కలిసి పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలన్నారు.పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు పాత్రను పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ల కమిటీ చైర్మన్‌లు, వైస్ చైర్మన్లు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. పవన్‌కల్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తిలో జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు, పంపిణీ చేశారు. అనంతరం కుమారస్వామి తిప్ప దగ్గర అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెంచయ్య నాయుడు విచ్చేసి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, కుమార్, మహేష్, చిరంజీవి, ప్రసాద్, ఢిల్లీ బాబు, జానీభాష, లీలాధర్, ఆరిఫ్, లోకేష్, బద్రీనాథ్, రాఘవ, హుస్సేన్, మోహన్, శశి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదిమూలంపై ఆరోపణలు అవాస్తవం

విశాలాంధ్ర- తిరుపతి సిటీ: కేవీబీపురం మండలం రాయపాడు గ్రామంలో 1962 నుంచి సౌత్ రూథర్ సంఘంకు చెందిన 20 సెంట్లు చర్చి ఆలయాన్ని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అనుచరులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు మావి ళ్లయ్య కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలను గ్రామస్తులు ఖండించారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో రాయపేడు గ్రామస్తులు, మీడియాతో మాట్లాడారు. మావిళ్ళయ్య చేసిన ఆరోపణలలో వాస్తవాలు లేవన్నారు. చర్చి స్థల వివాదం కోర్టులో జరుగుతున్నదని ఏదన్నా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపీ సుబ్రమణ్యం (మావి ళ్లయ్య సోదరులు) బంధువులు శివలింగ, అశోక్, ఏలు మలై, జనసేన నాయకుడు సురేష్ రెడ్డి, చర్చి పాస్టర్ చటర్జీ, రమేష్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన స్కూల్ చైర్మన్ శంకర్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: స్వచ్ఛత పక్వాడా కార్యక్రమం (01-09-2024 నుండి 15-09-2024) భాగంగా పాఠశాల ఆవరణలో శుభ్రత మరియు పారిశుధ్యం. క్యాంపస్ లోని పొదలను తొలగించుట శుభ్రపరచుట మొక్కలు నాటుటలో భాగంగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఎస్.పి .శంకర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.జే. వేములు ఉపాధ్యాయులు ద్వారా పాఠశాల ఆవరణను శుభ్రం చేసి పొదలను తొలగించి మొక్కలు నాటడం జరిగినది. శంకర్ మాట్లాడుతూ మొక్కల యొక్క ప్రాముఖ్యత ఉపయోగాలు వాటిని నాటడం. సంరక్షించడం గురించి విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

జాతరలో అల్లర్లు జరుగుకుండా చూడాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 25,26 తేదీల్లో వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ జాతర సందర్భంగా గతంలో కొంతమంది ఆకతాయిలు మద్యం సేవించి జాతరలో అల్లర్లు సృష్టించి పాత కక్షలు మనసులో పెట్టుకుని కత్తులు రాళ్లతో టెంకాయలతో చెప్పులతో దాడులు చేసుకున్నారు. అలాంటి ఘటనలు జరగ కుండా అక్రమ మద్యం అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పల్లిపాటి బాలకృష్ణ ఏఐవైఎఫ్ వెంకటగిరి నియోజవర్గ కార్య దర్శి జై.కృష్ణ సభ్యులు అజయ్ బాలాజీ తిరుమల మరియు సౌరబ్ పాల్గొన్నారు.

టిటిడి కళ్యాణమండపం పనులు
త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడండి

- టిటిడి ఈవో శ్యామలరావుకు ఎమ్మెల్యే ఆదిమూలం వినతి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడులో టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులను చేపట్టి త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం టిటిడి అధికా రులను కోరారు. మంగళవారం టిటిడి ఈవో శ్యామలరావును కలిసి పలు సమస్యలను ప్రస్తా వించారు.సత్యవేడులో టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ చేసిన నేపథ్యంలో పనులు ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు.త్వరితగతిన కళ్యాణ మండప నిర్మాణ పనులు జరిగేటట్టు తగు చర్యలు తీసుకోవాలని ఆయన టిటిడి ఈవోకు విన్నవి ంచారు. పనులు ప్రారంభం అయిన తర్వాత ఒకసారి వచ్చి చూడాలన్నారు.అలాగే నియోజక వర్గంలోనే టిటిడి అనుబంధ ఆలయాలను అభివృద్ధి చేయాలన్నారు.ఇందులో భాగంగా నారాయణవనంలోని టిటిడి అనుబంధ శ్రీవీరభద్ర స్వామిఆలయం,శివాలయాలతో పాటు అన్నీ టిటిడి అనుబంధ ఆలయాలకు మరమ్మత్తు పనులు చేపట్టి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై టిటిడి ఈఓ శ్యామలరావు సానుకూలంగా స్పందించినట్టు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

వినాయక చవితి వేడుకలకు...
సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు

- కమిషనర్ ఎన్. మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో గణేశ మండప నిర్వాహకులకు అన్ని అనుమతులు ఏకగవాక్షము (సింగిల్ విండో) విధానం ద్వారా లభిస్తాయని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అన్నారు. మంగళవారం ఉదయం ఇందిరామైదానంలోని ఉత్సవ కమిటీ కార్యాలయంలో గణేష్ మండప నిర్వాహకులకు మరియు సామూహిక నిమజ్జన మహోత్సవానికి చేయవలసిన ఏర్పాట్ల కొరకు ఇవ్వాల్సిన పోలీస్, మునిసిపల్, విద్యుత్, ఫైర్ శాఖలకు సంబందించిన దరఖాస్తులను కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ నగరంలో వినాయక చవితి పండుగను వేడుకగా ప్రశాంతంగా నిర్వహించుకుందామని అన్నారు. ఇందుకు నగరపాలక సంస్థ పూర్తిగా సహకరిస్తుందని అన్నారు. మండప నిర్వాహకులు అందరూ పర్యావరణహితమైన మట్టితో చేసిన వినాయకుని ప్రతిష్టించాలని అన్నారు. పోలీస్, మునిసిపల్, విద్యుత్, ఫైర్ శాఖలకు సంబందించిన దరఖాస్తులను ఒకే చోట కూర్చుని అనుమతులు ఇచ్చే ఏకగవాక్షం (సింగిల్ విండో) విధానం ద్వారా దరఖాస్తులు పొందవచ్చునని అన్నారు. క్రమశిక్షణ తో పండుగను చేసుకోవాలని, ఇందుకోసం ఉత్సవ కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు.కమిటీ కన్వీనర్ సామాజిక శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో పండుగను భక్తిపూరితంగా నిర్వహించుకుందామని, సినిమా పాటలు రికార్డు డ్యాన్సులు మత్తుపదార్థాలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, విద్యుత్ శాఖ డి.ఈ వాసు రెడ్డి, ఈస్ట్ సి.ఐ. మహేశ్వర్ రెడ్డి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాంగాటి గోపాల్ రెడ్డి, ఆర్. సి.మునికృష్ణ, వెంకటేష్ , కరాటే శ్రీనివాస్, గుండాల గోపీనాథ్,ఆకుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, టెంపుల్ సూపరింటెండెంటు, సీఎస్వో నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు కృషి ఎనలేనిది: ఎంపీ

విశాలాంధ్ర -చిత్తూరు : చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో కురిసిన భారీ వర్షాలు, బెజవాడను నీట మునిగేలా చేసాయని, అయితే అపార అనుభవం కలిగిన, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయు డు వరద ముంపు నుంచి విజయవాడను బయట పడేసేం దుకు తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలనిచ్చాయని చిత్తూరు ఎంపి దగ్గు మళ్ళ ప్రసాదరావు ఒక ప్రకటనలో కొనియాడారు. అదే సమ యంలో వరద బాధితులను అన్ని రకాల ఆదుకునేందుకు చేపట్టిన సహాయక చర్యలు సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నా రు. వరద ముప్పులో చిక్కుకున్న బాధితులను గుర్తించి, వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వ యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. ఇప్పుడు విజయవాడలో నెలకొన్న పరిస్థితులను బట్టి చూస్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంటి నాయకత్వం రాష్ట్రానికి ఎంత అవసరమో తెలియ వచ్చిందన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని తెలిపారు.

అన్నదమ్ముల్లా కలిసున్న ప్రాంతంలో...
మత ఘర్షణలు చోటుచేసుకోవడం దురదృష్టకరం

ముఖ్యమంత్రి దృష్టికి వి. కోట సంఘటన - నష్టపోయిన వారికి న్యాయం చేస్తా : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వి.కోట : వి. కోట మండలంలో అన్ని మతాలు వారు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండేవారని చిన్న సంఘటన కారణంగా మత ఘర్షణలు చోటుచేసుకోవడం దురదృష్టకరమని స్థానిక శాసనసభ్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఘర్షణల విషయం తెలుసుకున్న ఆయన మంగళవారం మండల కేంద్రానికి చేరుకుని బజారు వీధి లో దుకాణాల వద్ద జరిగిన విధ్వంసాన్ని వారికి కలిగిన నష్టాన్ని నేరుగా చూశారు. అనంతరం పోలీసు స్టేషన్ చేరుకొని అప్పటికే అక్కడున్న జిల్లా కలెక్టర్ స్మిత్ కుమార్, ఎస్పి చందోల్ తో కలసి పరిస్థితి పై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సోమవారం రాత్రి జరిగిన ఈ దురదృష్టకర విషయం స్థానిక నాయకుల నుండి తెలుసుకొని జిల్లా ఎస్పీతో పాటు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే శాంతిభద్రతలను కాపాలని తెలిపినట్లు అన్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఈ గొడవల్లో నష్టపో యిన వారికి సహాయం అందించేలా కోరినట్లు తెలిపారు. అనంతరం గొడవలకు కారకులైన వారు ఎవరైనా సరే వారిని గుర్తించి పోలీసులు వారి పై కేసు నమోదు చేయాలని కోరినట్లు తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సాహిత్య సంపదను సంరక్షించుకుందాం

విశాలాంధ్ర -చిత్తూరు : సాహిత్య సంపదను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కవులు పిలుపునిచ్చారు. సాహితీవేత్త మదనపల్లి వాసి కీర్తిశేషులు పాపన్న గుప్త రచించిన భానుమతి నవల1930 లో ముద్రితమైన నవల ఆత్మీయ సాహితీ స్రవంతి కార్యక్రమం సంఘ అధ్యక్షులు ఎస్ గిరిధరన్ అధ్యక్షతన మంగళవారం చిత్తూరు జరిగింది. ఈ సందర్భంగా ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు, ప్రముఖ రచయిత నాగసూరి వేణుగోపాల్ ప్రసంగిస్తూ ప్రతిభామూర్తుల సాహిత్యాన్ని స్మరించుకుందాం, సాహిత్య సంపదను సంరక్షించుకుందాం. భావితరాలకు అందిద్దామని తెలిపారు. సాహిత్యప్రతిభా మూర్తుల పుస్తకాలు చదవడం వలన మానసిక వికాసం, వ్యక్తిత్వ వికాసంతోఆరోగ్య,విజ్ఞాన ,వికాససమాజ ఏర్పాటుకు దోహదపడుతుందని చెప్పారు. పాపన్న గుప్తా భానుమతి నవల ఆనాటి సమకాలీన పరిస్థితులకు అద్భుతమైన చక్కటి మేలుకొలుపుని.,ఒక సిరా చుక్కతోకోటిమెదళ్ళను మేలుకొలుపుతుందని. ఒక మంచి పుస్తకాలు కొనుక్కొని ఆ పుస్తకాలుచదవడం వలన మానసిక ఉల్లాసంగాను, ఆరోగ్యంగానూ ఉండవచ్చున్నారు. సాహిత్యం సమాజ వికాసానికి తోడ్పడుతుందని తెలిపారు. ప్రసిద్ధ రచయిత టీ.ఎస్ .ఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ పాపన్న గుప్త భానుమతి నవల ఆనాటి సమాజ సమకాలిన పరిస్థితులను, మూఢాచారాలు (బ్రిటిష్ పాలకుల నిరంకుశ వైఖరులకు ప్రతిబి oబించే విధంగా సృజించడం గొప్ప విషయమని, 95 సంవత్స రాల తర్వాత కూడా వారిని స్మరించుకోవడం వారి సాహిత్యస్ఫ జనకు తార్కాణమన్నారు. విశిష్టఅతిథి ,ప్రముఖ రచయిత సీఎన్ చంద్రశేఖర్ భానుమతి నవల ఎక్కువ గ్రాంధిక భాషలో రచన సాగిందని మంచి సందేశాత్మక మైన నవల తెలిపారు. ఆత్మీయ అతిథి కట్టమంచి బాలకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి సహదేవ నాయుడు మాట్లాడుతూ రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రతిభామూర్తులు ప్రగతి మార్గాలు పత్ర సమర్పణలు అనే నూతన కార్యక్రమం ద్వారా రచయితలను ప్రోత్సహి స్తామ న్నారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలోప్రముఖులు మునుస్వామి, కృష్ణంరాజు, ఆనంద నాయుడు, త్యాగరాజు నాయుడు, కన్నయ్య నాయుడు పాల్గొన్నారు.

ఆ రహదారిలో ఆదమరిస్తే అంతే సంగతి

విశాలాంధ్ర - గుడిపాల : మండలంలోని చిత్తూరు వేలూరు జాతీయ రహదారి ఎం సి ఆర్ క్రాస్ నుండి పల్లూరు వరకు గల జాతీయ రహదారి గుంతల మయంగా దర్శనమిస్తూ ప్రయాణికులకు వాహన చోదకులకు ఈమపాషాలుగా మారింది ఈ రహదారిలో ఆదమరిస్తే అంతే సంగతి మరి అనునిత్యం వేలాది వాహనాలు ఎమర్జెన్సీ అంబులెన్స్ సర్వీసులు ఇతర వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారి దుస్థితి చిన్న చిన్న ఆర్ అండ్ బి రోడ్ల కంటే దుర్భరంగా మారింది మరి వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంటుంది రోడ్లపై గుంతలు కోతలతో ఆ రహదారిలో ప్రయాణించాలంటేనే ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు అంతేకాకుండా రహదారి పుణ్యమా అంటూ తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అంతేకాకుండా పాత రహదారులు మరమ్మతులకు నోచుకోపోగా కొత్తగా జరుగుతున్న రహదారి పనులు మరింత నత్తనడకన సాగుతున్నాయి ఇంత దీన పరిస్థితికి రహదారులు చేరుకున్నప్పటికీ సంబంధించిన అధికారుల తీరు ప్రయాణికుల ప్రాణాలు కోల్పోతే మాకేంటి గాయాల పాలైతే మాకేంటి అనే లెక్కలో ఉంది ఇప్పటికైనా అధికారులు స్పందించి భవిష్యత్తు ప్రమాదాల నివారణ కోసం రహదారిని మరమ్మతులు చేయాలని వాహన చోధకులు పలువురు కోరుకుంటున్నారు.